నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఖమ్మం - వరంగల్ - నల్గొండ
సోమవారం, 10 ఆగస్టు 2026

నెల్లిపాక పీఏసీఎస్‌లో

## లావాదేవీలపై రగడ

- తనకు, కుటుంబానికి ఏదైనా జరిగితే అధ్యక్షుడిదే బాధ్యత
- అధ్యక్షుడి అనుమతితోనే ప్రతి లావాదేవీ జరిగిందన్న సీఈఓ రామారావు
- అధికారికంగా విషయాలు తెలిసినా తనపై నిందలు మోపుతున్నారని ఆరోపణ
- సీఈఓపై అవినీతి ఆరోపణలను ఖండించిన ఆదివాసీ సంఘాలు

5

# చెల్లని చెక్కులు.. చిక్కుల్లో కాంట్రాక్టర్లు..

## ఖమ్మం జిల్లా ట్రెజరీలో కోట్ల ల్లో ఆగిన బిల్లులు

- రెండు సంవత్సరాల నుండి చెల్లని గ్రామ పంచాయతీ ట్రెజరీ చెక్కులు
- చిన్న కాంట్రాక్టర్ల బిల్లులకు మోక్షం ఎప్పుడో
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన పనులకు ఆగిన బిల్లులు
- పెట్టిన పెట్టుబడులకు వడ్డీలే అధికమాయే

3




అంగరంగ వైభవంగా

## ఆషాఢ బోనాలు...

- బోనానికే వన్నె తెచ్చిన సారయ్య అలియాస్ సారిక
- శివశక్తులతో కలిసి మేళతాళాల నడుమ శివతాండవం..
- నిర్వాసిత కాలనీ నుంచి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వరకు ఘనంగా బోనం ఊరేగింపు..

8




# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- ఆదివాసీ సంస్కృతి, హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ప్రకాశం స్టేడియంలో కన్నులపండువగా సాంస్కృతిక కార్యక్రమాలు

కొత్తగూడెం, ఆగస్టు 9(నినాదం): ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రకాశం స్టేడియం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు హాజరై ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. వారితో పాటు ఆదివాసీ సంఘాల నాయకులు చెంచు రామకృష్ణ, మహిపతి, అరుణ్ కుమార్తో పాటు పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆదివాసీ ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన ఆదివాసీ యువతీ యువకులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద కళారూపాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోతలు, సంప్రదాయ నృత్యాలతో ప్రకాశం స్టేడియం మార్మోగింది. ఆదివాసీ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలను వీక్షించిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఆదివాసీ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడాలి**

ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార మిగతా 9లో...



వృద్ధురాలి ఉసురు తీసిన

## ఆన్‌లైన్ బెట్టింగ్ భూతం

- హత్య కేస్ మిస్టరీ వీడింది.
- నాలుగు బృందాలతో పోలీసుల సంచలన ఆపరేషన్
- రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి
- ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డులు.. ఉన్నతాధికారుల అభినందనలు

4

వ్యసనాలకు బానిసలైతే కన్నవారైనా, పక్కనే ఉన్నవారైనా ప్రాణాలు తీసేందుకు వెనుకాడరనే దారుణ నిజానికి ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామం సాక్ష్యంగా నిలిచింది. జులై 17 అర్ధరాత్రి వేళ ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని నమ్మి ఇనుప రాడ్డుతో కొట్టి చంపి నగలు దోచుకెళ్లిన కిరాతక కేసును కూసుమంచి సర్కిల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అప్పుల తీర్చుకోవడానికి ఈ ఘాతుకానికి పాల్పడిన చికెన్ షాప్ యజమాని ప్రశాంత్ అనే యువకుడు అతనికి సహకరించిన బావమరిది అయిన మహేష్ లను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం పోలీసులు అరెస్ట్ చేశారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి వెల్లడించారు.

తిరుమలాయపాలెం, ఆగస్టు 9(నినాదం)

## కేంద్రం ప్రభుత్వం వేసే నిధుల పైన నడుస్తున్న

# గ్రామ పంచాయతీలు

- గ్రామ పంచాయతీ లకు రాష్ట్ర ప్రభుత్వం వేసే నిధులు ఎక్కడ.......?
- కేంద్రం డబ్బులు ఇస్తుంది కదా అని చేతులు దులుపుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదు
- బీజేపీ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ కుమార్



**తల్లాడ ఆగస్టు 9(నినాదం )**

నిజమైన గ్రామ స్వరాజ్యం అంటే కేంద్రం రాష్ట్రం రెండు కలిసి పంచాయతీ లను ఆర్థికంగా బలోపేతం చేయడమేభారతదేశంలో గ్రామీణ పాలనకు మూల స్తంభం పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామ స్వరాజ్యం అనే కలను సాకారం చేయడానికి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు అధికారాలు బాధ్యతలు ఇచ్చారు అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు చాలా గ్రామపంచాయతీ ల పరిస్థితి' అధికారం ఉంది కానీ డబ్బు లేదు' అన్నట్టు ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 15, 16 వ ఆర్థిక సంఘ గ్రాంట్లు విబిజీరామ్ జీ పి మై లాంటి పథకాలు వర్తిస్తాయి. మరియు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక సంఘ గ్రాంట్లు,రాష్ట్ర పథకాలు జీతాలు నిర్వహణ ఖర్చులు వర్తిస్తాయి. పంచాయతీ నుంచి స్వయంగా ఇంటి పన్ను నీటి పన్ను,లైసెన్స్ ఫీజులు,తదితర పన్నులు వర్తిస్తాయి.కానీ వాస్తవంగా చాలా పంచాయతీలకు కేంద్ర నిధులు మాత్రమే వస్తున్నాయి, రాష్ట్ర వాటా ఆగిపోయింది. దీనివల్ల గ్రామాలకు వచ్చే కేంద్ర నిధులు నిర్దిష్ట పథకాలకే పరిమితంఅవుతున్నాయి ఇళ్లకు మరుగుదొడ్లకు సడక్ యోజన రోడ్లకు, డ్రైనేజీ లకు కానీ గ్రామంలో రోడ్లు గుంతలు పూడ్చటం, వీధిలైట్లు బాగు చేయడం, కులాయి మరమ్మతులు, సెక్రటరీ, పారిశుద్ధ కార్మికుల జీతాలు అలాంటివి రోజువారి ఖర్చులకు రాష్ట్ర నిధులు కావాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇలా ఉంటే ప్రజలకు సేవలు దెబ్బతింటాయి, త్రాగునీరు పారిశు ధ్య సమస్యలు ఏర్పడతాయి, దీనికి ఒకటే ఒక ప్రత్యామ్నాయం రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులను 100 శాతం అమలు చేయాలి,రాష్ట్ర పన్నుల్లో కొంత వాటా తప్పనిసరిగా పంచాయతీలకు ఇవ్వాలి, నిధులతో పాటు అధికారులు కూడా ఇవ్వాలి, పంచాయతీల సొంత ఆదాయం పెంచాలి, పన్నువసూలలో పారదర్శకత మరియు ప్రజల్లో అవగాహన కల్పించాలి,డబ్బు ఎక్కడికి వెళ్తుంది ఎందుకు ఆగిపోతుంది అని సోషల్ ఆడిట్ నిర్వహించాలి దానిని ప్రజలే ప్రశ్నించాలి పంచాయతీలు బలపడితేనే గ్రామం బలపడుతుంది గ్రామం బలపడితేనే దేశం బలపడుతుంది.అని పెరిక కిరణ్ అన్నారు

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి..

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్**




**వలిగొండ, ఆగస్టు 09 (నినాదం):**

ప్రభుత్వ ఆసుపత్రులలో పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆదివారం వలిగొండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు సరైన వైద్యం అందక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే వైద్యం పేరుతో ప్రజల వద్ద డబ్బులు కాజేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్నారని, జిల్లా వైద్యాధికారులు అలాంటి ఆసుపత్రులపై నిఘ పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ వైద్యాన్ని మెరుగుపరచక పోవడం వల్ల అనేక మంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవ లసిన పరిస్థితి ఏర్పడిందని, పాలకులు ప్రభుత్వాలు మారుతున్నా వైద్యం మాత్రం మారడం లేదని జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొచ్చి ప్రజల రక్తాన్ని వైద్యం పేరుతో పీల్చుతున్నారని, కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఆసుపత్రుల నిర్వహణ జరుపుతున్నారని అన్నారు. వైద్యులు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరో పక్క ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం లేక గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని, కొన్ని సందర్భాలలో అక్కడికి వెళ్ళే లోపు మధ్యలోనే ప్రాణాలు పోతున్న పరిస్థితి దాపురించిందని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు దృష్టిపెట్టి మెరుగు పర్చాలని, వైద్య రంగంపై వైద్యాధికారులు దృష్టి పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, పల్లె మధుకృష్ణ, కవిడే సురేష్, ఆకుల రాజు, ధ్యానబోయిన యాదగిరి, పెద్ద పోయిన భీమరాజు, ఆనగంటి గణేష్, గర్దాసు మనోహర్, వీరమల్ల శ్రీకాంత్, పల్సం శ్రీకాంత్, రాపోతు నవీన్, దండు వేణు, రాపోలు నవీన్, కళ్లెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే జైల్ భరో విజయవంతం చేయండి

**అన్ని పార్టీల పిలుపు**




**తిరుమలాయపాలెం, ఆగస్టు 9 (నినాదం)**

కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తున్న బిజెపి విధానాల నిరసిస్తూ నాలుగు లేబర్ కోడులను వాటి నిబంధనలు రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని వి బి జి చట్టాన్ని రద్దుచేసి సంవత్సరానికి రెండువందల రోజుల పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ రోజువారి పనిలో రక్షణ కల్పించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే దేశవ్యాప్త జైలు బరువు కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిరి హనుమంతరావు టిఆర్ఎస్ మండల నాయకుడు కొవ్వూరి సత్తిరెడ్డి గంట కృష్ణ మోటపోతుల శ్రీను బండ్ల సురేష్ సిపిఎం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు కొమ్ము నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి భరత్ చంద్ర గొల్ల లింగయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల్ నాయకులు గొర్రపాటి వీరస్వామి లింగంపల్లి సురేష్ మధు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## తల్లాడలో పేకాటరాయుళ్లు అరెస్ట్

**కేసు నమోదు చేసిన తల్లాడ పోలీసులు**

**తల్లాడ ఆగస్టు 9(నినాదం)**

పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న ఘటన ఆదివారం రాత్రి తల్లాడ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గుంటి చెరువు సమీపంలోని చింతచెట్టు కింద కొంతమంది యువకులు పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 10మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 6860 రూపాయల నగదు, 7 ద్విచక్ర వాహనాలు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ 10మందితో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వీరిపై కేసులు నమోదు చేసి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్ రావు, బాలశౌరి..

**తల్లాడ, ఆగస్టు 9 (నినాదం )**

తల్లాడ మండల ఉప సర్పంచుల ఫోరం మండల కమిటీని ఆదివారం తల్లాడలో జిల్లా అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ సమక్షంలో ఎన్నుకున్నారు.

తల్లాడ మండల అధ్యక్షులుగా రెడ్డిగూడెం ఉప సర్పంచ్ పైడిపల్లి జగన్ మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీపురంకు చెందిన ఉపసర్పంచ్ బండి బాల సౌరి ఎన్నుకొన్నారు. వీరితోపాటు ప్రధాన కార్యదర్శిగా గుజ్జర్లపూడి చింటూ, కార్యదర్శిగా సాదు రమేష్ ను నియమించారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఉప సర్పంచులు శాలువాలతో సన్మా నించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉపసర్పంచ్ లు చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మూడేళ్ల నిరీక్షణకు తెర..

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ అభినందనీయం..
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**కోదాడ,ఆగస్టు 9(నినాదం):**

కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మూడేళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు పట్టాలు అందడం సంతోషకరమన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 24-03-2023న కొంతమంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి, మొత్తం 560 కుటుంబాలకు పట్టాలు అందించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. వివిధ కారణాలతో ఇన్నాళ్లు జాప్యం జరిగిందన్నారు.పట్టాల కోసం ఎదురుచూస్తున్న సమయంలో లబ్ధిదారులు అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇళ్లలో కిటికీల అద్దాలు, విద్యుత్ వైర్లు, నీటి పైపులు దెబ్బతిన్నాయని తెలిపారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి, రాజకీయ వివక్ష లేకుండా ప్రతి అర్హ కుటుంబానికి పట్టాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టాల పంపిణీ చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులపై ఆయన విమర్శలు చేశారు. అరకొర పనులతో రోడ్లు ధ్వంసమవుతున్నాయని, నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నాణ్యంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# చెల్లని చెక్కులు..




# చిక్కుల్లో కాంట్రాక్టర్లు..

- రెండు సంవత్సరాల నుండి చెల్లని గ్రామ పంచాయతీ ట్రెజరీ చెక్కులు
- చిన్న కాంట్రాక్టర్ల బిల్లులకు మోక్షం ఎప్పుడో
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన పనులకు ఆగిన బిల్లులు
- పెట్టిన పెట్టుబడులకు వడ్డీలే అధికమాయే

## ఖమ్మం జిల్లా ట్రెజరీలో కోట్ల ల్లో ఆగిన బిల్లులు

**తల్లాడ ఆగస్టు 9(నినాదం )**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మొత్తం 21 మండలాలు, టోటల్‌గా 589 గ్రామ పంచాయతీలు ఉన్నవి. ఐతే 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చినప్పటికి 2023 డిసెంబర్ చివరి నెలతో పాత సర్పంచ్‌ల వారి పదవి కాలం ఐపోయినప్పట్టికి 2024 పిబ్రవరి 2వ తారీకు నుంచి గ్రామ పంచాయతీలకి స్పెషల్ ఆఫీసర్‌ల పాలన ప్రారంభం ఐనది. 2025 డిసెంబర్ చివరి వరకు స్పెషల్ ఆఫీసర్ పాలన ముగిసింది. ఐతే ఈ స్పెషల్ ఆఫీసర్‌ల పాలనలో సర్పంచ్‌లు లేనప్పుడు గ్రామంలో వీధి దీపాలు వెలగక పోయిన, నీళ్లు రాకపోయినా, వర్ష కాలం బ్లీచింగ్ చల్లక పోయిన దోమల నివారణకు ఫాగింగ్ చేయక పోయిన గ్రామాల్లో ప్రజలంతా గ్రామ పంచాయతీ సెక్రటరీ లనే వచ్చి అడిగే వారు. సర్పంచ్ ఎన్నికలు జరగక పోవడం గ్రామాల్లో సర్పంచ్‌లు లేక పోవడం వల్ల ఐతే రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో డబ్బులు లేకపోవడం సర్పంచ్‌లు లేక కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక తీవ్ర ఇబ్బందులు పడటం జరిగింది. రోజు వారి గ్రామాల్లో ఇంటి ఇంటికి ట్రాక్టర్లు చెత్త కు తిరగాలి అన్న గాని రోజు డీజిల్ పో యించాలి అన్న సెక్రటరీలు స్వంతంగా డబ్బులు ఖర్చు చేసిన సందర్భాలు లేక పోలేదు ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఈ రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలకి పెట్టుబడి పెట్టి జనరల్ ఫండ్ అకౌంట్ నుంచి ట్రెజరీ చెక్కులు కొట్టించుకున్న చిన్న కాంట్రాక్టర్స్ చెక్కులు 2024 సంవత్సరం ఆగస్టు నెల నుంచి 2026 ఆగస్టు వచ్చిన చెక్కులకు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం డబ్బులు విడుదల చేయక పోవటంతో చిన్న కాంట్రాటర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారు. 2025 సంవత్సరం 9వ నెలలో చిన్న చిన్న బిల్లులు కొన్ని పాస్ చేసినప్పటికి అవి ఇంకా పూర్తి మొత్తంలో కాలేదు. కనీసం ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది అని చిన్న కాంట్రాక్టర్స్ వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలోనే వందల కోట్ల రూపాయల ట్రెజరీ బిల్లులు ఆగినవి. స్టేట్ వైజ్‌గా కుడా వందల కోట్ల రూపాయల చాలా ట్రెజరీ చెక్కులు ఆగినవి. ఇప్పటికి ఐన స్థానిక ఎమ్మెల్యేలు జిల్లా మంత్రులు విషయం మీ లెటర్ మీద సిపారసుతో పెండింగ్ ట్రెజరీ చెక్కుల గురించి రాష్ట్ర గ్రామ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు తెలియజేసి ఆమె ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్ర మార్కతో గ్రామ పంచాయతీ ట్రెజరీ చెక్కుల పెండింగ్ బిల్లుల విషయం మాట్లాడి విడుదల చేయాలని చిన్న చిన్న కాంటాక్టర్స్ కోరుతున్నారు.

**గతంలో ట్రెజరీ చెక్కులు ఆగిన పరిస్థితి లేదు**

తెలంగాణలో గత బిఆర్ఎస్ పదేళ్ళ పరిపాలనలో ట్రెజరీ చెక్కులు ఇంత వరకు లేటు కాలేదు. ఏ సంవత్సరం లో చెక్కులు తీస్తే మళ్ళీ మర్చి 31కే వాటి అన్నింటిని రిజక్ట్ చేసి పాత చెక్కులు మళ్ళీ కొత్తగా చెక్కులు కొట్టిన తరువాత అవి వెంటనే 10 డేస్‌లో మళ్ళీ ఎమౌంట్ వచ్చేసేవి. కాని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ట్రెజరీలో ఉన్న చెక్కులని రిజక్ట్ చేయకుండా అవి అలాగే ఉంచి ఇంత వరకు డబ్బులు వేయకుండా మళ్ళీ రిజనరెట్ చేస్తూ ఉండటం వల్ల రెండు సంవత్సరాల నుండి పెట్టిన డబ్బులు రాక బయట అప్పులకు వడ్డీలు కడుతున్నారు. ట్రెజరీ చెక్కులు డబ్బులు వదలక చిన్న చిన్న కాంట్రాక్టర్స్ కుటుంబ సమస్యలతో తీవ్ర ఇబ్బందికర పరిస్థితిలు ఎదుర్కోవడం జరుగుతుంది. కాబట్టి మానవత దృక్పధం తో ప్రభుత్వం అలోచించి స్పందించి వెంటనే ట్రెజరీ చెక్కులు విడుదల చేయాలని కాంట్రాక్టర్స్ కోరుతున్నారు.

**ట్రెజరీ చెక్కులు గురించి వివరాణ**

గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లు చేసిన డబ్బులు వాటిని చలన రూపంలో బ్యాంకుకు కడతారు. అయితే ఆ డబ్బును ఇంతకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఇలా బ్యాంకులో వేసిన ఎమౌంట్‌ని ప్రభుత్వాలు అవసరానికి వాడుకోవడం జరిగేది. ఈ గ్రామ పంచాయతీ లో వర్కర్స్ జీతాలు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ కిస్తీలు, బ్లీచింగ్ వీధి దీపాలు ఏమైనా కొనుగోలు చేసిన గ్రామ పంచాయతీ వాళ్ళు వీరి పేరు మీద ట్రెజరీ చెక్కులు కొట్టేది. ఐతే వర్కర్స్ జీతాలు కరెంట్ బిల్లులు ఐతే నెలలోపు పడేవి. ఎంటర్ ప్రెసెస్ వాళ్ళు ఏమైనా అప్పులు ఇస్తే మాత్రం సంవత్సరాల తరబడిన చెక్కులు పాస్ కాకపోయేవి. ఒక్కోక్క చిన్న కాంట్రాక్టర్‌కి లక్షల్లో డబ్బులు ఆగడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందుల్లో పడటం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ ట్రెజరీ బిల్లులు విడుదల చేయాలని కాంటాక్టర్స్ ప్రభుత్వం ని వేడుకొంటున్నారు.

**అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు బిల్లులకు ట్రెజరీ విధానం లేకుండా తీర్మానం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన తో రాష్ట్ర మంత్రి వర్గంలో ఈగ గ్రామ పంచాయతీలకి ట్రెజరీ చెక్కులు లేకుండా కేబినెట్ తీర్మానం చేసినది. ఐతే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కొత్తగా జీవో ను విడుదల చేయనున్నారు.ఇంటి పన్నుల రూపం లో వచ్చిన డబ్బులు ను లోకల్ బ్యాంకు ద్వారా వేస్తారు.వాటి ఒక అకౌంట్ ఓపెన్ చేసి సర్పంచ్ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అకౌంట్ ఓపెన్ చేస్తారు వాటిని గ్రామాల్లో పెట్టిన తాత్కాలిక పనులకు వెంటనే ఒక్క రోజులో బిల్లు పాస్ అయ్యే విధంగా డైరెక్ట్ బ్యాంకు చెక్కు విధానం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడం పట్ల సర్పంచ్ లు సెక్రటరీ లు కుడా హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది.

**కేంద్రం నిధులు వస్తేనే గ్రామాల అభివృద్ధి**

కేంద్రం ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు ఐన వాటర్ సమస్యలు బ్లీచింగ్ ఫాగింగ్, బోర్ రిపేర్స్ ఏ పనులు జరగాలి అన్న కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ లోనే మొత్తం వెసులు బాటు చేసుకోవలిసి వస్తుంది. ఇంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కుడా స్టేట్ గ్రాంట్ వేసేది కాని ఇప్పుడు వేయడం లేదు. ప్రభుత్వాలు మారడం ఉచిత పధకాలు ఎక్కువ కావడం గ్రామ పంచాయతీ లకి వేయాలి అన్న బడ్జెట్ సరిపోకపోవడం వల్ల ఇప్పుడు స్టేట్ గ్రాంట్ వేసే పరిస్థితి లేకుండా పోయింది.కాబట్టి ఇప్పటికి ఐన ప్రభుత్వం అలోచించి గ్రామ పంచాయతీ లకి స్టేట్ ప్రభుత్వం నుంచి కుడా గ్రామ పంచాయతీ లకి గ్రాంట్ వేసే విధంగా చర్యలు తీసుకొవాలని ట్రెజరీ లో పెండింగ్ లో ఉన్న చెక్కులు అన్ని క్లియర్ చేసి చిన్న కాంట్రాటర్స్‌ని ఆదుకోవాలని ప్రభుత్వం ని కాంట్రాటర్స్ వేడుకొంటున్నారు.

---

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేళ

# నియోజకవర్గానికి అభివృద్ధి కానుకలు..

- మంత్రి సీతక్క, ఎమ్మెల్యే ఆదినారాయణ చేతుల మీదుగా దమ్మపేటలో అభివృద్ధి పనుల జాతర!...
- ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్లు అంగన్వాడీ కేంద్రాలకు శంఖుస్థాపన...



**దమ్మపేట, ఆగస్టు 9(,నినాదం):**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రతి గిరిజన పల్లెకు, గ్రామీణ ప్రాంతానికి మెరుగైన కనీస వసతులు కల్పించి, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. ఆదివారం దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రూ.కోట్లాది రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇరు నేతలు ఘనంగా శ్రీకారం చుట్టారు. పర్యటనలో భాగంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఇరు నేతలు పాల్గొని ఆదివాసీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దమ్మపేట మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలో స్వయం సహాయక సంఘ (ఐకేపీ) మహిళల కమ్యూనిటీ భవన నిర్మాణానికి, అలాగే అత్యంత ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.రూ.కోటి వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణంఆ తర్వాత నాచారం గ్రామంలో సుమారు రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన రహదారులు ఉంటేనే రాకపో కలు సులభతరమై, గ్రామాలు ఆర్థికంగా పురోగ మిస్తాయని నేతలు తెలిపారు. అనంతరం నాగుపల్లి గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాబోయే తరాలైన చిన్నారులకు చిన్నతనం నుంచే మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంతో పాటు, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా చేరవేసేందుకే ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చి తీరాలనే దృఢ సంకల్పంతోనే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల సమగ్ర పురోగతి కేవలం సరైన రహదారులు, కనీస వసతుల కల్పనతోనే సాధ్యమవుతుంది. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం ద్వారా చిన్నారులకు, మహిళలకు నాణ్యమైన సేవలు మరియు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాము. వెనుకబడిన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. మన అశ్వారావుపేట నియోజకవర్గ గిరిజన పల్లెలకు మెరుగైన వసతులు కల్పించడమే నా ప్రధాన ధ్యేయం. గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు మెరుగైన వసతులు, సరైన రక్షణ కల్పించడం కోసం గిరిజన విద్యార్థుల కేంద్రం వద్ద రూ.25 లక్షలతో కాంపౌండ్ వాల్ పనులు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలో రోడ్ల నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేస్తాం. మారప్పగూడెంలో కమ్యూనిటీ భవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందిస్తాం. మన ప్రాంత అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్క గారికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు."ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

---



## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఎంవి రమణ

**వలిగొండ, ఆగస్టు 09 (నినాదం):**

గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ అన్నారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లు గీత ఉద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ కొనసాగుతున్న చైతన్య యాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో కార్మికుల పెన్షన్ 4 వేల రూపాయలు ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వైన్ షాపులో 25 శాతం గీత కార్మికులకు కేటాయించాలని, ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని, ప్రమాదాలు అరికట్టడానికి గీత కార్మికుల అందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాగిరు కిష్టయ్య, జయరాములు, ఆంజనేయులు, పల్సం స్వామి, పబ్బతి మల్లేశం, రేకల లక్ష్మీనారాయణ, కొండూరు అంజయ్య, శ్రీకాంత్, దంతూరి అంజయ్య, లింగస్వామి, గంధమల్ల గోపాల్, మద్దెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలి ఉసురు తీసిన
# ఆన్‌లైన్ బెట్టింగ్ భూతం

- హత్య కేస్ మిస్టరీ వీడింది
- నాలుగు బృందాలతో పోలీసుల సంచలన ఆపరేషన్
- రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి
- ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డులు.. ఉన్నతాధికారుల అభినందనలు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 9(నినాదం)**

**వ్యసనాలకు బానిసలైతే కన్నవారైనా, పక్కనే ఉన్నవారైనా ప్రాణాలు తీసేందుకు వెనుకాడరనే దారుణ నిజానికి ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామం సాక్ష్యంగా నిలిచింది. జులై 17 అర్ధరాత్రి వేళ ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని నమ్మి ఇనుప రాడ్డుతో కొట్టి చంపి నగలు దోచుకెళ్లిన కిరాతక కేసును కూసుమంచి సర్కిల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అప్పుల తీర్చుకోవడానికి ఈ ఘాతుకానికి పాల్పడిన చికెన్ షాప్ యజమాని ప్రశాంత్ అనే యువకుడు అతనికి సహకరించిన బావమరిది అయిన మహేష్ లను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం పోలీసులు అరెస్ట్ చేశారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి వెల్లడించారు.**

**వ్యసనాల ఊబిలో నరరూప రాక్షసుడు..**

పిండిప్రోలు గ్రామంలో ఐతనబోయిన ప్రశాంత్ అనే యువకుడు చికెన్ షాప్ నడుపుకుంటూ జీవించేవాడు. అయితే, అతనికి మద్యంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌ల పిచ్చి పట్టుకుంది. ఈ వ్యసనం వల్ల అప్పులు కొండలా పేరుకుపోయి, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. ఈ క్రమంలోనే ప్రశాంత్ కన్ను తన చికెన్ షాప్ పక్కనే నివసిస్తున్న అమాయక వృద్ధ దంపతులపై పడింది. వృద్ధురాలైన సుగుణమ్మ మెడలో ఎప్పుడూ మెరిసే బంగారు ఆభరణాలను చూసి, వాటిని దోచుకుంటే తన అప్పులన్నీ తీరిపోతాయని ఒక భయంకరమైన కుట్రకు తెరలేపాడు. అర్ధరాత్రి నెత్తుటి గాయం.. ప్రతిఘటించినందుకు ప్రాణం తీశాడు.పథకం ప్రకారం జులై 17 అర్ధరాత్రి వేళ, నిశ్శబ్ద వాతావరణాన్ని ఆసరాగా చేసుకుని ప్రశాంత్ వృద్ధురాలి ఇంటికి వెళ్లాడు. గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోని బంగారాన్ని బలవంతంగా గుంజేందుకు ప్రయత్నించాడు. ఆ నిద్రమత్తులో కూడా సుగుణమ్మ గట్టిగా ప్రతిఘటించింది. ఆమె అరుపులకు ఎక్కడ దొరికిపోతానో అనే కంగారులో, నరరూప రాక్షసుడిగా మారిన ప్రశాంత్.. తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో ఆమె తలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. నెత్తుటి మడుగులో ఆ వృద్ధ ప్రాణం విలవిలలాడుతుంటే.. మానవత్వం మరచి ఆమె మెడలోని బంగారు చైన్, నల్లపూసల గొలుసుకు సంబంధించిన 9 బంగారు బిళ్లలను లాక్కొని చీకట్లోకి మాయమయ్యాడు. విచారణలో నిగ్గుతేలిన నిజాలు హత్య చేసిన తర్వాత దొంగిలించిన బంగారు చైన్‌ను ప్రశాంత్ తన వరుసకు బావమరిది అయిన మహబూబాబాద్ జిల్లా మర్రిపెడ మండలం బాలినిధర్మారం గ్రామా నికి చెందిన సరగండ్ల మహేష్‌కు అప్పగించాడు. ఈ బంగారాన్ని బ్యాంకులో పెట్టి అత్యవసరంగా డబ్బులు తీసుకురావాలని చెప్పడంతో.. మహేష్ ఆ బంగారు చైన్‌ను ఖమ్మంలోని ఒక బ్యాంకులో తన పేరు మీద తాకట్టు పెట్టి రూ. 1,50,000 లోన్ తీసుకున్నట్లు పోలీసుల సంచలన దర్యాప్తులో వెల్లడైంది.

**సీపీ ఆదేశాలు. ఏసీపీ ఆధ్వర్యంలో.. నాలుగు బృందాల చాకచక్యం**

పల్లెటూరిలో జరిగిన ఈ దారుణ హత్యా ఉదంతం జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ క్రమంలో కేసు నమోదు అయిన వెంటనే ఖమ్మం సిపి ఆదేశాల మేరకు, ఏసీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో, కూసుమంచి సిఐ సంజీవ్ పర్యవేక్షణలో పోలీస్ శాఖ నాలుగు బృందాలుగా విడిపోయారు. ఈ ప్రత్యేక బృందాలు అత్యంత సమన్వయంతో, వ్యూహాత్మకంగా రంగంలోకి దిగి ఈ కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించాయి.

**డేగకన్నుతో పోలీసులు. నాలుగు ప్రత్యేక బృందాలతో ఊపిరిసల్పని ఆపరేషన్!**

గ్రామంలో తీవ్ర భయాందోళనలు రేకెత్తించిన ఈ సంచలన కేసును ఉన్నతాధికారులు సవాల్‌గా తీసుకున్నారు. కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. వ్యూహాత్మక దర్యాప్తు: సిఐ సంజీవ్ పర్యవేక్షణలో అధికారులైన కె. జగదీష్, పి. సంతోష్, జె. నాగరాజు, ప్రొబేషనరీ హరికృష్ణ, ప్రొబేషనరీ ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలోని బృందాలు క్షేత్రస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం, సెల్ టవర్ డేటా, అనుమానితుల కదలికలపై నిశితమైన నిఘా ఉంచాయి. మెరుపు దాడితో ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు వ్యూహాత్మకంగా మాటువేసి, ప్రశాంత్ మహేష్‌లను చుట్టుముట్టి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు బంగారు బిళ్లలు (ఏసులు): 9మొబైల్ ఫోన్లు: 02 వాహనం: నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనశీ, వృద్ధురాలి ప్రాణం తీసిన ఇనుప రాడ్. బ్యాంకులో లోన్ పొందిన గోల్డ్ లోన్ రశీదు,

**ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డులు..ఉన్నతాధికారుల అభినందనలు**

తీరని శోకంలో మునిగిన వృద్ధురాలి కుటుంబానికి న్యాయం చేస్తూ, అత్యంత క్లిష్టమైన ఈ హత్యా కేసును శరవేగంగా ఛేధించిన పోలీసు బృందాన్ని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను కొనియాడడమే కాకుండా, వారి ప్రతిభకు గుర్తింపుగా ప్రత్యేక రివార్డులను అందజేశారు. కేసుకు సంబంధించిన మరికొన్ని సాంకేతిక ఆధారాల సేకరించే పనిలో దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.




## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**వలిగొండ, ఆగస్టు 09 (నినాదం):**

మండలకేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా జండా ఆవిషరించి, ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని, నిత్యం ప్రజా సమస్యల పోరాటానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన పాత్రను క్రియాశీల కంగా పోషిస్తుందని అన్నారు. యువత హక్కుల కోసం పోరాడడం ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ ప్రవీణ్, పుట్ట గిరీష్ గౌడ్, పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, పోలేపాక జానకిరాములు, గరిసే రవి, జంగారెడ్డి, నూతి రమేష్, బత్తిని లింగయ్య, చెరుకు శివయ్య, పలుసం సతీష్, సంజీవ రెడ్డి, సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, సాయి, లింగస్వామి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు అందించాలి

**వేములపల్లి, ఆగస్టు 9(నినాదం)**



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారమే అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు అందజేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాగానే అర్హులైన ప్రజలందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గడిచిన ముప్పై రెండు నెలలుగా ప్రజలను ఊరిస్తూ మోసం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి యాభై ఏడు ఏళ్లు నిండిన వృద్ధులకు, ఒకే కుటుంబంలో ఎంతమంది ఉన్నా పెన్షన్ ఇస్తామని ఆశ చూపి ఇప్పుడు దగా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా అందజేసే పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ అందులో అర్హులైన వృద్ధులకు, బీడీ కార్మికులకు, ఎయిడ్స్ బాధితులకు, వృద్ధ కళాకారులకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వారిని విస్మరించడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా చేపడుతున్న పెన్షన్ల పంపిణీలో నిరుపేదలకు, వయోవృద్ధులకు ఆసరాగా నిలవాల్సిన బాధ్యత ఈ పాలకులు, అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్ అందేలా తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్ రావు, నక్క శ్రీధర్, రాచూరి రిషి, తంగేళ్ల సైదిరెడ్డి, ఈట దేవేందర్, ఈటా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జైలు భరో జయప్రదం చేయాలి

**మునగాల మండల భవన నిర్మాణ కార్మికుల పిలుపు**

**మునగాల, ఆగస్టు 9 (నినాదం):**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగాల మండల కమిటీ పిలుపునిచ్చింది. సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించి, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసింది. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరింది. పెన్షన్, విద్యా సహాయం, ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది. మునగాల మండలంలోని భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీలు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జైలు భరోను జయప్రదం చేయాలని కోరింది. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి, సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘానికి
## రేషన్ దుకాణం కేటాయింపు

**తిరుమలయపాలెం (నినాదం ఆగస్టు 9 )**

రాష్ట్రంలోని స్వయం సహాయ సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. మండలంలోని కాకరవాయి గ్రామంలోని ప్రగతిశీల మహిళా స్వయం సహాయక సంఘానికి రేషన్ షాప్ ను ప్రభుత్వం మంజూరు చేసింది.ఆర్థికంగా బలోపితం చేసి మహిళా స్వశక్తితో నిలబడేలా చేయా లని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలుచేస్తుంది. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆర్థిక సహాయం అందిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ క్రమంలో కాకరవాయి గ్రామంలో ప్రగతిశీల మహిళా పొదుపు సంఘశీ ఆధ్వర్యంలో మహిళా సంఘానికి ఆ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రివాలింగ్ ఫండ్ కేటాయించారు. ఈ నిధులను మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులు సూచించారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించ డంతో పాటు చిన్న తరహా వ్యాపారాలు స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ క్రమంలో కాకరకాయ గ్రామంలో ప్రగతిశీల మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణం కేటాయించారు.ఈ నిధులను ప్రభుత్వం సభ్యులు సద్వినియం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులు సూచించారు మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో



మహిళలకు ఆర్థిక స్వాగతం మన కల్పించడం పాఠం చిన్నతర వ్యాపారాలు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాలను మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని వాడుకోరారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామీణ మహిళల్లో ఆర్థిక స్థలమున పెరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్రామ దీపికలు సమైక్య అధ్యక్షురాలు కొత్తపల్లి ప్రవళిక, కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మొరపాక నాగయ్య, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండాల లింగయ్య, బోనగిరి మధు తదితరులు పాల్గొన్నారు



## బాధితుడికి నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆర్థిక సాయం

**వేములపల్లి, ఆగస్టు 9(నినాదం)**

బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. మొల్కపట్నం గ్రామానికి చెందిన రేముడాల వెంకటేష్ ద్విచక్ర వాహన ప్రమాదానికి గురై కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రస్తుతం శంకర్ నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ ను ఆదివారం నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి నేరుగా వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ఎస్బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రేముడాల మారెమ్మ మరణించగా, సమాచారం అందుకున్న నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆమె నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక భరోసాగా ఎన్ఎస్బిఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. 6వేల నగదు సాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఫౌండేషన్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈట శ్రీను, జేరిపోతుల రాజు, రేముడాల ప్రవీణ్, రేముడాల శ్రీను, పల్లె శంకర్, మోసాల శ్రీకాంత్, ఈట నాగరాజు, తరి అరవిందు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో అంబరాన్ని అంటిన
# ఆదివాసీ సంబరాలు

- ఆదివాసీల హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి
- ఆదివాసీ జేపీసీ మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు



**అశ్వాపురం, ఆగస్టు 9 (నినాదం):**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివాసీ జేపీసీ, తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివాసీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 'జల్.. జంగల్.. జమీన్' నినాదాలతో అశ్వాపురం మార్మోగింది. ముందుగా ఆదివాసీ జేపీసీ మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్, ఆదివాసీ ఉద్యమ నాయకుడు బిర్సా ముండా చిత్రపటాలకు నివాళు లర్పించారు. అనంతరం ఆటపాటలతో చింతిర్యాల క్రాస్‌రోడ్ నుంచి ప్రధాన సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మండల పరిధిలోని ఆదివాసీ సర్పంచులను ఆదివాసీ జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేపీసీ మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ద్వారా ఆదివాసీల హక్కులకు ప్రత్యేక రక్షణ కల్పించిందన్నారు. ఆదివాసీలు తమ హక్కులను తెలుసుకొని వాటిని చట్టబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. అడవి, భూమి, జీవనోపాధి, స్వయం పాలన వంటి హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత చదువులో, ఉద్యోగాల్లో, క్రీడల్లో, రాజకీయాల్లో ముందుకు రావాలని, అదే సమయంలో తమ మూలాలను, సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకూడదని అన్నారు. ఐక్యతే ఆదివాసీల బలమని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో 1982 ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆదివాసీల సమస్యలపై సమావేశం నిర్వహించారని తెలిపారు. దీనికి కొనసాగింపుగా 1994లో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీని అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంగా నిర్వహించాలని తీర్మానించిందన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం రోజున కేవలం జెండా ఎగురవేసి తమ బాధ్యత పూర్తయిందని భావించకుండా.. తమ హక్కులు ఎందుకు కోల్పోతున్నాయి? చట్టాలు ఎందుకు అమలు కావడం లేదు? 1/70 చట్టం వాస్తవంగా అమలవుతుందా? అనే అంశాలపై ప్రతి ఆదివాసీ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల తరఫున పోరాటాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఆదివాసీల చట్టాలు, హక్కులు అమలయ్యే విధంగా ప్రభుత్వాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి ఆదివాసీ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడితే.. భవిష్యత్ తరాలకు మనం అందించగలిగేది మన హక్కులు, చట్టాల పరిరక్షణేనని అన్నారు. ఆదివాసీలు రాజకీయాలకు అతీతంగా జాతి హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం భారీ ఎత్తున భోజనాలు ఏర్పాటు చేశారు. ఉదయం అల్పాహారాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేపీసీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఇంత భారీ ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఆదివాసీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ఆదివాసీ రాజకీయ నాయకులు, ఉద్యోగులు, యువత, మహిళలు, ఆదివాసీ సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కారు లారీ ఢీ పలువురికి గాయాలు

**వైరా,ఆగస్టు 9 (నినాదం):**
వైరా - ఖమ్మం ప్రధాన రహదారిలో శనివారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సత్తుపల్లి నుండి ఖమ్మం వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న ఒక లారీని వైరా నుండి తల్లాడ వైపు వెళుతున్న కియా కార్ డ్రైవర్ తన ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ అతివేగంతో ఎదురుగా వస్తున్న లారీకి గుద్దుకోవటంతో కారులో ప్రయాణిస్తున్న బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ బత్తుల ప్రశాంత్ కు, అతని భార్యకు, కుమార్తె యవన శ్రీ తలకు గాయాలు అయినాయి. లారీ డ్రైవర్ బాలాజీ ఫిర్యాదు మేరకు అతివేగంతో నిర్లక్ష్యంగా కారు నడిపి వాహన ప్రమాదానికి కారకుడైన బత్తుల ప్రశాంత్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు పట్టణ ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.



## వైభవంగా అమ్మవారికి ఆషాఢ మాసం సారే సమర్పణ

**హుజుర్నగర్,(మఠంపల్లి) ఆగస్టు 09:(నినాదం ):**
మఠంపల్లి మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు ఆదివారం వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టువస్త్రాలు, చీర, సారే, పూలు, పండ్లు, గాజులు తదితరాలను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఆలయంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కండె వెంకన్న మాట్లాడుతూ ఆషాఢ మాసంలో అమ్మవారికి సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి కుటుంబ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు పొందాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమా లను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, శ్రీ వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు కవిత, ఉపాధ్యక్షురాలు వస్తేపల్లి సరిత, ప్రధాన కార్యదర్శి వెచ్చ మధుపావని, కార్యదర్శి వెచ్చ అనురాధ, మహిళా సంఘ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక పీఏసీఎస్‌లో లావాదేవీలపై రగడ

- తనకు, కుటుంబానికి ఏదైనా జరిగితే అధ్యక్షుడిదే బాధ్యత
- అధ్యక్షుడి అనుమతితోనే ప్రతి లావాదేవీ జరిగిందన్న సీఈఓ రామారావు
- అధికారికంగా విషయాలు తెలినా తనపై నిందలు మోపుతున్నారని ఆరోపణ
- సీఈఓపై అవినీతి ఆరోపణలను ఖండించిన ఆదివాసీ సంఘాలు




**అశ్వాపురం, ఆగస్టు 9 (నినాదం):**
నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో చోటుచేసుకున్న అవినీతి ఆరోపణలు, సీఈఓపై చర్యల నేపథ్యంలో వివాదం ముదురుతోంది. సంఘంలో జరిగిన లావాదేవీలన్నీ అధ్యక్షుడి అనుమతితోనే జరిగాయని, అయినప్పటికీ తనను బాధ్యుడిగా చిత్రీకరిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పీఏసీఎస్ సీఈఓ కుంజ రామారావు ఆరోపించారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ ఆయనకు మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా సీఈఓ రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను అమాయక గిరిజనుడినని, సీఈఓ పదవి ఇప్పిస్తానని చెప్పి తీసుకొచ్చిన అనంతరం తన జీవితం, కుటుంబ పరిస్థితులను ఇబ్బందుల్లోకి నెట్టారని ఆరోపించారు. సంఘంలో తన వద్ద ఉన్న నగదు నిల్వలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకునేందుకు ఒత్తిడి చేశారని, వ్యక్తిగత కేసులు, హైకోర్టు వ్యవహారాలు, న్యాయవాది ఫీజుల పేరుతో సంఘ నిధులను పలుమార్లు వినియోగించేవారని ఆరోపించారు. ఈ విషయాలను ప్రశ్నించిన సందర్భాల్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయిస్తానంటూ తనను బెదిరించారని, దీంతో తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని రామారావు పేర్కొన్నారు. ప్రస్తుతం తనపై వచ్చిన చర్యలకు, సర్ఛ్ ఆర్డర్‌కు సంఘ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డే ప్రధాన కారణమని ఆరోపించారు.

**ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణ**

అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి తన మాట వినని సిబ్బందిపై ఆరోపణలు చేయడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం, సస్పెన్షన్‌కు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని సీఈఓ ఆరోపించారు. గతంలో కూడా తన పదవీకాలంలో పలువురు ఉద్యోగులపై ఇలాంటి చర్యలు తీసుకున్నారని, తప్పుడు నివేదికలు, ఫిర్యాదుల ద్వారా ఉద్యోగులను ఉన్నతాధికారుల దృష్టిలో తప్పుగా చిత్రీకరించి మానసికంగా, రాజకీయంగా ఒత్తిడికి గురిచేశారని పేర్కొన్నారు. చిన్నస్థాయి ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడం అలవాటుగా మారిందని రామారావు విమర్శించారు. అధ్యక్షుడు పదవిలోకి వచ్చిన నాటి నుంచి సంఘంలో ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి లేదని ఆరోపించారు. ఈ పరిస్థితి తనకు మాత్రమే కాకుండా సంఘంలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి కూడా ఉందని అన్నారు.

**తనకు, కుటుంబానికి ఏదైనా జరిగితే అధ్యక్షుడిదే బాధ్యత**

తనపై, తన కుటుంబంపై జరుగుతున్న ఒత్తిడి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రామారావు అన్నారు. తనకు లేదా తన కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే అందుకు సంఘ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని మీడియా సమక్షంలో తన వాంగ్మూలాన్ని వెల్లడించారు.

**రైతు సేవలకు బదులు రాజకీయ జోక్యమా?**

పీఏసీఎస్ అధ్యక్షుడు పదవిలోకి వచ్చినప్పటి నుంచి సంఘ కార్యకలాపాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని సీఈఓ ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయాలని సిబ్బందిపై ఒత్తిడి తెచ్చేవారని, కార్యాలయ సమయంలో దురుసుగా వ్యవహరిస్తూ సిబ్బందిని విధులు నిర్వహించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులకు అందాల్సిన సేవలు కూడా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. పీఏసీఎస్‌ను అధ్యక్షుడు తన సొంత కార్యాలయంగా మార్చుకుని సీఈఓ, సిబ్బందిపై ఒత్తిడి, వేధింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధమైన పనులు చేయాలని ఒత్తిడి చేయడం వల్ల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫలితంగా రైతుల పనులు సైతం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.

**జిల్లా అధికారులు జోక్యం చేసుకోవాలి**

సంఘంలో నెలకొన్న వివాదంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని వాస్తవాలను సమగ్రంగా విచారించాలని సీఈఓ రామారావు కోరారు. సిబ్బందికి రక్షణ కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పీఏసీఎస్ కార్యకలాపాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, సీఈఓ రామారావుపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆదివాసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా ఒక ఉద్యోగిని బాధ్యుడిగా చేయడం సరికాదని, సంఘంలో జరిగిన లావాదేవీలు, నిర్ణయాలు, ఆర్థిక వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. సంఘంలో నెలకొన్న వివాదానికి శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

హుజూర్నగర్,ఆగస్టు 09 (నినాదం ):
అంబేద్కర్ అభయహస్తం హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పీస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సూర్యపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయ్ భాస్కర్ మాదిగ తెలుపుతూ హుజూర్నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టౌన్ అధ్యక్షులు రెడపంగు రాము మాదిగ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వర్తక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.అంబేద్కర్ అభయహస్తం



కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ కు అమ్ముకునే హక్కు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి. భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడప పెంటయ్య. పిడమర్తి వెంకటనారాయణ. రాష్ట్ర నాయకులు మేళ్లచెరువు ముక్కంటి జిల్లా అధికార ప్రతినిధి కస్తాల సైదులు కందుకూరి నాగేశ్వరరావు. కోదాద నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ, హుజూర్నగర్ టౌన్ అధ్యక్షులు రెడపంగు రాము మఠంపల్లి మండల అధ్యక్షులు రెడ పంగు నాగరాజు మేళ్లచెరువు మండల అధ్యక్షులు కుక్కల సుధాకర్ . తదితరులు పాల్గొన్నారు.

# జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

అమరచింత, ఆగస్టు 9, (నినాదం):
అఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక టి యు సి ఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో రేపటి జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివారం అమరచింత గుండా కరపత్రాలను పంపిణీ చేశారు. జైల్ బరో కార్యక్రమానికి కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అఖిలభారత ఐక్య రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాజన్న, జి. వెంకటయ్య అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ జిల్లా నాయకులు మసలమని కార్మికులు రైతులు కురుమన్న ఏసన్న నాయక్ రఫిక్ తదితరులు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రైతు చట్టాలను స్వాతంత్రం సాధించుకున్న చట్టాలన్నింటినీ కుదించి హక్కులు లేకుండా చేస్తుందని ఆరోపించారు చేస్తుందని ఆరోపించారు. ఈ దేశ సంపదనంతా ఆదాని అంబానీలకు తాకట్టు పెడుతూ కార్మికుల్ని మరింత బానిసలుగా రైతుల్ని మరింత పేదలుగా మార్చడానికి ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి.



స్వాతంత్ర ఉద్యమ కాలంలో క్విట్ ఇండియా ఉద్యమం పేరుతో ఈ దేశానికి వలస వచ్చిన బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని వదులుకోవాలని అన్ని వర్గాల ప్రజలు క్విట్ ఇండియా పేరుతో ఈ దేశాన్ని వదలండి లేదంటే మమ్ములను జైల్లో పెట్టండి అనే నినాదంతో దేశ ప్రజలందరూ రోడ్లమీదకి రావడం తో స్వాతంత్ర ఉద్యమం ఊపందుకుంది మొత్తం నిండిపోయినవి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్ర ములో భాగస్వాములు అయినారు ఈ స్పిరిట్ తో ఆంగ్లేయులు మన దేశాన్ని వదిలిపెట్టి స్వాతంత్రం రావడానికి మన దేశ ప్రజలందరూ కూడా నడుం బిగించడం జరిగింది. మనకు స్వాతంత్రం రావడం జరిగింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ 79 సంవత్సరములు పూర్తి చేసుకున్నప్పటికీ సాధించుకున్న చట్టాలను అన్నింటి కూడా హరించి కార్మికులను మరింత బానిసలుగా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయి దేశంలో నిరుద్యోగం పాండవిస్తుంది పని భద్రత లేదు ఉద్యోగ భద్రత లేదు సిఫారసుల ను అమలు చేయడం లేదు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో అన్ని కార్మిక సంఘాలు జైలు భరో కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా రేపు వనపర్తి లో జరిగే చైల్డ్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం కార్మికులు పరిషకులు కూలీలందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా డిమాండ్ చేశారు.

# అబ్దుల్ ఖాదర్ జీవితం నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శం

దోర్నకల్/మరిపెడ ఆగస్టు 9, (నినాదం):
రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయుడు ఎం.డి. అబ్దుల్ ఖాదర్ జీవితం నేటి యువ ఉపాధ్యాయు లకు ఆదర్శమని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.మురళీకృష్ణ లు అన్నారు.శనివారం రాత్రి మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అబ్దుల్ ఖాదర్ సంస్మరణ సభలో వారు మాట్లాడారు. టీఎస్‌యూటీఎఫ్ దోర్నకల్ మండల అధ్యక్షులు ఎం.డి. అబ్దుల్ అజీజ్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ తండ్రి అయిన ఎం.డి. అబ్దుల్ ఖాదర్ గత నెల 29న స్వర్గస్తులయ్యారని తెలిపారు.అబ్దుల్ ఖాదర్ తన 38 సంవత్సరాల ఉపాధ్యాయ సేవలో సుమా రు 30 సంవత్సరాలు ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసి గిరిజన విద్యార్థుల విద్యాభి వృద్ధికి నిరంతరం కృషి చేశారని వారు కొనియా డారు. కనీస రహదారి సౌకర్యాలు కూడా లేని మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని పేర్కొన్నారు. అనంతరం తన స్వగ్రామా నికి సమీపంగా పనిచేయాలనే ఉద్దేశంతో మరిపెడ మండలంలోని పి.ఎస్. అబ్బాయిపాలెం పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయుడిగా సేవలందించారని,




మండలంలోని ఉపాధ్యాయు లందరి మన్ననలు పొందారని తెలిపారు. ఆయన క్రమశిక్షణ, సేవాభావం, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమను నేటి ఉపాధ్యా యులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శు లు జి. వివేక్, నందిగామ జనార్దనా చారి, హరి నాయక్ లు,వివిధ మండలాల నాయకులు పి.రాములు, శివప్రసాద్, చిన్నం ప్రదీప్ కుమార్, చెరుకుపల్లి ప్రభాకర్, లింగానాయక్, గోవ ర్ధన్, సురేష్, రాజు, సతీష్, మంగు,లాల్ చంద్, దస్తగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**డీటీయూ, పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నివాళి..**

డీటీయూ రాష్ట్ర కన్వీనర్ సుంకరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అబ్దుల్ ఖాదర్, పీఆర్‌టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో అబ్దుల్ ఖాదర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాములు, దొర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి ఎ. రమేష్,జీటీ రమేష్ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

**సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నివాళి...**

సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో కూడా అబ్దుల్ ఖాదర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారథి, సహాయ కార్యదర్శులు అజయ్ సారథి, సుధాకర్ రెడ్డిలు నాయకులు రాజశేఖర్, బాణాల రాజన్న, కేవీపీ జిల్లా నాయకులు జిన్న లచ్చయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జి. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.అబ్దుల్ ఖాదర్ సేవలను స్మరించుకుంటూ పలువురు వక్తలు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి, మారుమూల ప్రాంతాల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.



## ఆదివాసీల హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్**

ములకలపల్లి ఆగస్టు 09 (నినాదం):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముత్యాలంపాడు గ్రామంలో సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆదివాసీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారులి ఆదివాసీలు దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నా రని అన్నారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు నిలిచేలా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో ఆదివాసీ ప్రజలు మరింత అభివృద్ధి సాధించేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అటవీ హక్కులు, భూమి హక్కులు, విద్య, ఉపాధి వంటి అంశాల్లో ఆదివాసీలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కల్లూరి కిషోర్ అన్నారు. ఆదివాసీ యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. "ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు మన దేశానికి గొప్ప సంపద. హక్కులను గౌరవిస్తూ, అభివృద్ధికి అండగా నిలవాలి. ఆదివాసీ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే మనందరి లక్ష్యం కావాలి" అని సర్పంచ్ కల్లూరు కిషోర్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మడకం శ్రీనివాస్, వార్డ్ నెంబర్ కారం బాలరాజు, ఈసం శివ, ఈసం అశోక్, పోడియం వెంకటకృష్ణ, ఈసం విజయ్,మడకం రవి, మడకం నరసింహారావు, కుంజా సురేష్, కుంజ రాజేష్, ఏసుబాబు, పోడియం చంటి, మడకం ప్రభాకర్, మహిళలు యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## గోరింటాకు పెట్టుకొని సందడి చేసిన మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగస్తులు

హుజూర్నగర్,ఆగస్టు 09 (నినాదం):
ఆషాడ మాసంలో గోరింటాకు చేతికి పెట్టుకోవడం వల్ల అందంతోపాటు శరీరానికి ఆరోగ్యాన్ని కలగజేస్తుందని విన్నపం ఓ పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చేకూరి లీలావతి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో మహిళ కౌన్సిలర్లు ఉద్యోగస్తులు గోరింటాకు చేతికి పెట్టుకునే సందడి చేశారు. ఇట్టి



కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆషాఢంలో వర్ష ఋతువు ప్రారంభమవుతుంది. వాతావరణంలో మార్పులను శరీరం తట్టుకునేందుకు చేతులు, కాళ్లకు మహిళలు గోరింటాకు పెట్టుకుంటున్నారు. అనాది నుండి ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది. ముఖ్యంగా ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా మారింది. గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గడంతోపాటు ఆరోగ్యపరంగా కూడా ప్రయోజనం ఉంటుందని పెద్దలు చెబుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాలలోని పలు గ్రామాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాస సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో గోరింటాకు సందడి నెలకొంది.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి పై ఫోక్సో కేసు నమోదు

వైరా ఆగస్టు 9( నినాదం ):
తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్), పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు డేవిడ్ రాజ్ అలియాస్ జగదీష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. వైరా ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా డేవిడ్ రాజు నివాసం ఉంటున్నాడు. కాగా శనివారం సాయంత్రం తన నివాసానికి ఎదురుగా ఉన్న ఇంట్లోకి ప్రవేశించాడు. ఆ సమయంలో ఆ ఇంట్లో తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా కనిపించిన 11 ఏళ్లబాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ బాలిక భయంతో కేకలు వేయడంతో చుట్టుపక్కల ఇళ్లలో నివాసం ఉంటున్న పలువురు మహిళలు, పురుషులు గుమికూడి బాలికను రక్షించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రత్యక్ష సాక్షులను విచారించి తొలుత అక్కడే ఉన్న డేవిడ్ రాజును అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద గౌరవరపు డేవిడ్ రాజ్ అలియాస్ జగదీష్ పై కేసు నమోదు చేసి మధిర కోర్టుకు రిమాండ్ కు తరలించారు.

# మారుమోగిన జల్ జంగిల్ జమీన్ నినాదాలు

**ఆళ్ళపల్లి, ఆగస్టు 9 (నినాదం):**

మండలవ్యాప్తంగా ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతి గూడెంలో ఆదివాసి యువకులు, మహిళలు మరియు ప్రజాప్రతినిధులు కలిసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన "ఆదివాసీ మంత్రసానులు, సాంప్రదాయ వైద్యులను గౌరవిద్దాం – జీవితాన్ని, క్షేమాన్ని కాపాడుకుందాం" అనే ఇతివృత్తంతో కార్యక్రమాలు కొనసాగాయి. ఉదయం నుంచే ప్రతి గ్రామంలో ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకలైన ఆకుపచ్చ జెండాలను ఆవిష్కరించారు. "జల్ – జంగల్ – జమీన్" అనే నినాదాలతో మారుమోగిన పల్లెల్లో గిరిజన పోరాట యోధులు కొమురం భీమ్, బిర్సా ముండాల చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలుకావాల్సిన అవసరం ఉందని



స్పష్టం చేశారు. అన్యాక్రాంతమవుతున్న భూములను పరిరక్షించుకునేందుకు కొమురం భీమ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తరతరాలుగా జీవవైవిధ్యాన్ని, సాంప్రదాయ వైద్య విధానాలను కాపాడుతున్న గిరిజనుల సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈడబ్ల్యూసీఏ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, మండల అధ్యక్షులు పాయం రమేష్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, మాజీ ఎంపీపీలు పెండకట్ల పాపారావు, పడిగ సమ్మయ్య ఆదివాసీ రాష్ట్ర జేఏసీ నాయకులు తుమ్మ నాగరాజు, కొమరం సత్యనారాయణ, బట్టు సురేష్, సుతారి కృష్ణ, గొగ్గల గాదె రాజు, గౌరబోయిన సుబ్బారావు, గొగ్గల వినోద్, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం వెంకటకృష్ణ, జారా భాస్కర్, ఈసం సాంబశివరావు స్థానిక సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**దమ్మపేట, ఆగస్టు 9(నినాదం):**

మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలలో కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆదివాసీ నాయకుడు సోయం వీరభద్రం గిరిజన విప్లవ వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోయం వీరభద్రం మాట్లాడుతూ...ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, మన హక్కుల సాధనకు ఒక వేదిక. 'గోండు బొబ్బిలి', 'మన్యం పులి' సోయం గంగూలు ఆశయాల సాధనకు మనమంతా నిరంతరం కృషి చేయాలి. నాటి జల్–జంగిల్–జమీన్ పోరాట స్ఫూర్తిని నేటి గిరిజన యువత గుండెల్లో నింపుకోవాలని పిలుపునిచ్చారు. నేడు ఆదివాసీ



గూడెల్లో పోడు భూముల పట్టాల సమస్య తీవ్రంగా ఉందని, సాగు చేసుకుంటున్న భూములకు తక్షణమే హక్కు పత్రాలు అందించాలన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు వంటి కనీస మౌలిక వసతులు కరువయ్యాయి.

1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి మరియు ఐటీడీఏ ద్వారా గిరిజన నిధులు గిరిజనులకే కేటాయించాలి. మన హక్కుల రక్షణ కోసం, అస్తిత్వం మరియు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కోసం మనమంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. నేటి తరం యువత విద్యా రంగంలో ఉన్నతంగా రాణించి, సమాజంలో ఉన్నత స్థానాల కు చేరుకోవడమే మనం మన అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి" అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బుద్ధుల శ్రీను, కృష్ణ, వెంకటేష్, పద్దం విజయలక్ష్మి, మేరి, కృష్ణవేణి, వూకే రామకృష్ణ, సోయం వెంకన్నబాబు, సత్యనారాయణ, వూకే నరసింహారావు, కీసరి మల్లికార్జునరావు, సోయం నరసింహారావు, చాప బాబురావుతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజన యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి..

**గుండాల, ఆగస్టు 9 (నినాదం):**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివాసుల హక్కులు, రాజ్యాంగం కల్పించిన రక్షణలు, ఆదివాసీ ప్రాంతాల్లో అమలులో ఉన్న ప్రత్యేక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరంపై ఈ సందర్భంగా నాయకులు విస్తృతంగా చర్చించారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను వారు డిమాండ్ చేశారు. ఆదివాసుల హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్జా ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ కోరం సీతారాములు మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగంలో అనేక ప్రత్యేక చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని అన్నారు. ముఖ్యంగా 1/70 చట్టం, పీసా చట్టం వంటి ఆదివాసీ హక్కులకు సంబంధించిన చట్టాల ను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, అధికారులపై ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, అటవీ హక్కులు, గ్రామసభల అధికారాలు, స్వయం పాలన వంటి అంశాల్లో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకుని, వాటి అమలు కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ మాట్లాడుతూ ఆదివాసీ చట్టాల



అమలు ఒక్కరితో సాధ్యం కాదని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు, యువత, విద్యార్థు లు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజల సమస్య లను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని సూచించారు. తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 దేశాల్లోని ఆదివాసీ ప్రజలు తమ హక్కుల కోసం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆదివాసీల భూమి, జీవనోపాధి, సంస్కృతి, సంప్రదాయాలు, అటవీ వనరులపై హక్కులు పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆదివాసీల అభివృద్ధి పేరుతో వారి హక్కులకు భంగం కలిగించే చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యలు, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు తదితర సమస్యలపై కూడా నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో లింగగూడెం సర్పంచ్ చింత వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి మోకాళ్ళ కన్నయ్య, ముత్తాపురం సర్పంచ్ కల్తి రాధా, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వాగబోయిన చంద్రయ్య దొర, మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, పెండకట్ల మహేందర్, నాగరాజు, తుడుం దెబ్బ మండల అధ్యక్ష కార్యదర్శులు గోవింద, నరసింహ రావు, మోకాళ్ళ మహేందర్, జిల్లా నాయకులు ఈసం సాంబయ్య, కల్తీ వసంతరావు, ఊకె రవికు మార్, ఆదివాసీ ట్రైబల్ ఫోరం నాయకులు ఈసం కృష్ణ, సీపీఎం మండల నాయకులు ఊకె వెంకటే శ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షులు సోలం సతీష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోకాళ్ల వీరస్వామి, టీజేఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు పెండకట్ల సత్యం, జోగపోతయ్య, అరేం నరేష్, గడ్డం లాలయ్య, యాసరపు వెంకన్న, ఈసం కృష్ణ, కల్తీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం

**హుజుర్నగర్, మఠంపల్లి ఆగస్టు 09 (నినాదం):**

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. మధ్యాహ్నం దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 110మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.



## సైబర్ నేరాలు రోడ్డు భద్రతపై అవగాహన

**అమరచింత, ఆగస్టు 9, (నినాదం);**

సమాజంలో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆత్మకూర్ ఎస్సై వి. జయన్న ప్రయాణికులకు సూచించారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి రహదారి వద్ద ప్రయాణికులకు సైబర్ నేరాలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పలు రకాల మోసాలు చేసేందుకు సైబర్ మోసగాళ్లు అమాయకులు టార్గెట్ చేసుకుంటారని అటువంటి వారికి ఫోన్లు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమాజంలో జరుగుతున్న వరుస సంఘటనలను ఆసరా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. అపరిచితులు ఫోన్ చేస్తే జాగ్రత్త పడాలని అలాగే ఓటీపీ అడిగినా చెప్పరాదన్నారు. చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వరాదని, బైకులు ఇవ్వరాదని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలు చేస్తే పెద్ద వాళ్లపై ఆ నేరం పడుతుందన్నారు. హెల్మెట్ ధరించాలని దానివల్ల ప్రాణాలు కాపాడుకునేందుకు అవకాశాలుంటాయన్నారు. మైనర్ బాలికలకు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్సై సూచించారు.



## సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకల్లో సేవానిరతి

**ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ఉచిత అన్నదానం, మెగా రక్తదాన శిబిరం.**

**ఖమ్మం, ఆగస్టు 08(నినాదం):**

సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. అభిమానాన్ని కేవలం కేక్‌లు, బాణసంచా కేరింతలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సత్కార్యాలుగా మలచుకోవడమే నిజమైన కథానాయకత్వమని మహేష్‌బాబు అభిమానులు నిరూపించారు. ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు నేతృత్వంలో పేదలకు, ఆపన్నులకు అండగా నిలిచే లక్ష్యంతో మానవతా దృక్పథంతో కూడిన సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విపరీతమైన స్పందన లభించింది. పేదలు, నిరుపేదలు, నిరాశ్రయులకు కడుపునిండా భోజనం అందించారు. సుమారు 1,000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అభిమాన కథానాయకుడి పుట్టినరోజున సామాజిక శ్రేయస్సుకు బాటలు వేసేలా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు.ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఖమ్మం ప్రధాన ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జిల్లా, నగర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం' కన్నుల పండువగా జరిగింది. ఆపదలో ఉండి అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే రోగుల ప్రాణాలు కాపాడేందుకు మహేష్ బాబు అభిమానులు, యువత పోటెత్తారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు మాట్లా డుతూ అభిమానం అంటే కేవలం ఆర్భాటాలు, సంబరాలు చేసుకో వడమే కాదు.. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలవడమే నిజ మైన అభిమానం. ఆ దిశగానే మా ప్రియతమ నటుడి పుట్టినరోజున ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు, నగర అధ్యక్షులు మునగాల బాలు, జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్, నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి, నగర సహాయ కార్యదర్శి నల్లబెల్లి గౌతమ్, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగు మహేష్, నగర ఉపాధ్యక్షులు బుర్రి మోహన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు వడ్డూరి భార్గవ్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు మర్రి శివ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు దుంపటి శ్రావణ్, ధర్మేంద్ర, రామన్నపేట అజీజ్, నరసింహారావు, మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆషాఢ బోనాలు...

## దండుగా కదిలిన బోనాలతో పరవశించిన భక్తజనం



- బోనానికే వన్నె తెచ్చిన సారయ్య అలియాస్ సారిక
- శివశక్తులతో కలిసి మేళతాళాల నడుమ శివతాండవం..
- నిర్వాసిత కాలనీ నుంచి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వరకు ఘనంగా బోనం ఊరేగింపు..

**ఇల్లందు, ఆగస్టు 9 (నినాదం ):**

అమ్మవారిపై అపారమైన భక్తి.. ప్రజలపై అంతులేని మమకారం.. ప్రజల క్షేమమే పరమావధిగా భావిస్తూ ఇల్లందు పట్టణంలోని 13వ, వార్డు కౌన్సిలర్ దండు సారయ్య అలియాస్ సారిక చౌదరి శిరస్సుపై అమ్మవారి బోనం ఎత్తుకున్నారు. పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నిర్వాసిత కాలనీలోని తన నివాసం నుంచి బోనాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వద్ద అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

**13వసారి బోనం.. కొనసాగుతున్న భక్తి సంప్రదాయం**

మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య అలియాస్ సారిక చౌదరి ఈ ఏడాదితో 13వసారి అమ్మవారి బోనం సమర్పించడం విశేషంగా నిలిచింది. ఏటా అమ్మవారిపై భక్తితో బోనం సమర్పిస్తూ వస్తున్న సారయ్య, ప్రజల క్షేమం కోసం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తన జీవితంలో బోనం సమర్పించడం ఒక ఆధ్యాత్మిక విశ్వాసంగా మారిందని, ప్రజలంతా సుఖసంతో షాలతో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు.

**బోనం ఎత్తుకుంటే.. వర్షం కురుస్తుందనే విశ్వాసం**

సారయ్య బోనం ఎత్తుకున్న సందర్భాల్లో గతంలో పలుమార్లు వర్షాలు కురిశాయని ఆయన పేర్కొన్నారు. తాను బోనం ఎత్తుకున్న ప్రతిసారీ వర్షం రావడం అమ్మవారి ఆశీస్సులుగా భావిస్తున్నానని తెలిపారు. ఈసారి కూడా ఇల్లందు ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అయితే వర్షాలు కురవడం ప్రకృతి పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది; భక్తుల విశ్వాసంలో మాత్రం దీనికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావన ఉంది.

**బోనాలతో దండుగ కదిలిన భక్తులు**

జెకోలోని ఆర్ అండ్ ఆర్ కొత్త కాలనీ సారయ్య నివాసం వద్ద బోనాల వేడుకలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాన్ని సారయ్య స్వయంగా శిరస్సుపై ఎత్తుకున్నారు. మేళతాళాలు, డప్పుల మోత, అమ్మవారి నామస్మరణల నడుమ శివశక్తులు, భక్తులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరారు.

**శివశక్తులతో కలిసి శివతాండవం**

బోనం ఊరేగింపులో సారిక చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శిరస్సుపై బోనం ఉంచుకుని శివశక్తులతో కలిసి నృత్యం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. శివతాండవం చేస్తూ ముందుకు సాగడంతో భక్తులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేశారు. దారిపొడవునా ప్రజలు బోనానికి పూజలు చేస్తూ అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు.

**అసలు బోనం ఎందుకు ఎత్తుకుంటారు?**

తెలంగాణలో బోనాల పండుగకు శతాబ్దాలుగా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. అమ్మవారికి భోజనం (నైవేద్యం) సమర్పించడమే 'బోనం' అనే సంప్రదాయం వెనుక ఉన్న ప్రధాన భావన. భక్తులు తమ కుటుంబం, గ్రామం లేదా పట్టణ ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ నైవేద్యాన్ని సమర్పిస్తారు. అమ్మవారికి కృతజ్ఞతలు తెలపడం, కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించడం, సమాజంపై అమ్మవారి కరుణ ఉండాలని ఆకాంక్షించడం బోనం సమర్పణలో అంతర్లీనంగా ఉన్న విశ్వాసాలు.



**బోనం అంటే కేవలం నైవేద్యం కాదు.. ఓ భక్తి భావం**

సంప్రదాయబద్ధంగా వండిన అన్నం, పప్పు, పెరుగు తదితర పదార్థాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి బోనంగా సమర్పిస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులు, పూలతో బోనాన్ని అలంకరించి అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తారు. ఇది భక్తుడు తన ఇష్టదైవానికి సమర్పించే కృతజ్ఞతకు ప్రతీకగా భావిస్తారు.

**శివశక్తుల నృత్యం.. భక్తికి ప్రతిరూపం**

బోనాల ఊరేగింపుల్లో శివశక్తుల నృత్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. మేళతాళాలు, డప్పుల మోతకు అనుగుణంగా శివశక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారి నామస్మరణతో ముందుకు సాగుతారు. భక్తి, ఆధ్యాత్మికత, తెలంగాణ జానపద సంస్కృతి కలిసిన అపూర్వ దృశ్యం బోనం ఊరేగింపుల్లో కనిపిస్తుంది.

**ప్రజల ఆయురారోగ్యాలే సారయ్య ఆకాంక్ష**

ఇల్లందు పట్టణంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని, పట్టణంలో ఎల్లప్పుడూ ప్రశాంత వాతావరణం నెలకొనాలని సారయ్య అమ్మవారిని ప్రార్థించారు. ప్రజల కష్టసుఖాల్లో నిత్యం భాగస్వామిగా ఉంటూ ప్రజా సేవ చేస్తున్న ఆయన బోనం ఎత్తుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**ప్రజా సేవతో పాటు సంప్రదాయాల పరిరక్షణ**

13వ వార్డు కౌన్సిలర్గా దండు సారయ్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో స్థానిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ సంప్రదాయాలను కొనసాగించడంలో భాగస్వామ్యం అవుతున్నారు.

**పెద్దమ్మ గుడి చెరువు కట్టకు బోనం**

నిర్వాసిత కాలనీ నుంచి ప్రారంభమైన బోనం ఊరేగింపు మేళతాళాలు, డప్పుల మోత, శివశక్తుల నృత్యాల నడుమ పెద్దమ్మ గుడి చెరువు కట్ట వద్దకు చేరుకుంది. అనంతరం సారయ్య బోనాన్ని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు ప్రజలందరి క్షేమం కోసం అమ్మవారిని వేడుకున్నారు.

**భక్తి.. సంప్రదాయం.. ప్రజా క్షేమం**

బోనం ఊరేగింపుతో కొత్తకాలనీ నుంచి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వరకు భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారి నామస్మరణలు, మేళతాళాల మధ్య సాగిన ఈ వేడుక భక్తులను ఆకట్టుకుంది. బోనం సమర్పిస్తూ ప్రజల క్షేమం, సుభిక్షమైన వర్షాలు, పాడిపంటల సమృద్ధి కోసం అమ్మవారిని వేడుకున్న సారయ్య భక్తి కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ప్రజా క్షేమం అనే మూడు భావాలను చాటిచెప్పింది.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయాలి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు ఆగస్టు 9 (నినాదం):**

ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహనీయులు కొమరం భీమ్, ముర్స ముండ, సమ్మక్క సారలమ్మ లాంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, నేటి యువత ఆదివాసి సంరక్షణ కోసం పోరాటాలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఆదివారం మణుగూరు మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని, అంబేద్కర్ సెంటర్లో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆదివాసుల ప్రపంచ దినోత్సవ సందర్భంగా గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ సెంటర్లో గిరిజన నృత్యాలు చేస్తూ గిరిజన సంస్కృతిని ఆకలింపు చేశారు. అనంతరం గిరిజనులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి గిరిజన మహనీయులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదివాసీల ముఖచిత్రాన్ని పరిణమిస్తూ రచించిన పుస్తక ఆవిష్కరణ జరిగింది. పుస్తక పఠనం సారాంశం పర్వతాల నుంచి పరిణితి జ్ఞాపకాల సంపుటి మొదటి భాగం, మూలాల నుంచి ముందడుగు ఆదివాసుల జీవనం మరియు జ్ఞాన సంపుటిని శ్రీ సింహాచలం స్వీయ రచనలు రూపొందించిన



పుస్తకాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం వారి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు కొమరం భీమ్, 1901 అక్టోబర్ 22న జన్మించిన మహనీయుడు 1940 అక్టోబర్ 27 వరకు అడవి బిడ్డల కోసం జల్, జంగిల్, జమీన్ , నినాదంతో గిరిజనులకు నీరు అడవి భూమిపై సర్వహక్కులు మావే అనే హాస్యంతో నిజాం పాలనకు అణిచివేతకు వ్యతిరేకంగా, గోండు గిరిజనులను ఏకం చేసి గిరిలో పోరాటం నిర్వహించిన సాహస యోధుడు కొమరం భీమని ఆయన స్పష్టం చేశారు. ఆయన బాల్యం స్ఫూర్తి చిన్నతనంలోనే అటవీ అధికారులు వేధింపుల కారణంగా తండ్రి చనిపోవడం, అడివి హక్కుల కోసం పోరాడాలని కసి కొమరం భీమ్ లో పెరిగిందని ఆయన అన్నారు. ఆయన నినాదం మా గ్రామం-మా స్వరాజ్యం అంటూ నిజాం ప్రభుత్వ అటవీ అధికారుల జాగిర్దారులకు వ్యతిరేకంగా గర్జించిన మహనీయుడని ఆయన అన్నారు. 1940 అక్టోబర్ 27న జూడే ఘాట్ అడవులలో నిజాం పోలీసులతో జరిగిన పోరాటంలో ఆయన అసువులు బాసి అమరులు అయ్యారని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము కోట్ల రూపాయల ఖర్చు పెట్టి. మౌలిక వసతులైన రోడ్లు త్రాగునీరు సాగునీరు వైద్యం విద్య ,విద్యుత్ లాంటి సౌకర్యాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. గిరిజన అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఐటీడీఏ కార్యాలయాల్లో అత్యధికంగా నిధులు కేటాయించి మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం వెచ్చిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించి గిరిజనులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం లో మారుమూరు ప్రాంతాల్లో అన్ని గ్రామాలకు సిసి రోడ్లతో పాటు త్రాగునీరు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

# మరిపెడలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్ ను ఢీకొట్టిన లారీ ఒకరు మృతి

**డోర్నకల్/మరిపెడ(నినాదం)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడు దుబ్బ తండాకు చెందిన భానోత్ వెంకట్రాం వయసు 45 సంవత్సరాలు.వ్యవసాయ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఆదివారం పని నిమిత్తం మరిపెడ బంగ్లాకు బైక్ పై వచ్చిన వెంకట్రాం పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్నాడు.మరిపెడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపానికి రాగానే వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ అతను నడుపుతున్న బైక్ ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వెంకట్రాం రోడ్డుపై పడిపోయాడు.కింద పడిన వెంటనే లారీ చక్రం అతని తలపై నుండి వెళ్లడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం చేసిన వెంటనే లారీని ఆపకుండా డ్రైవర్ పారిపోయాడు.విషయం తెలుసుకున్న స్థానికులు, పోలీసుల కు సమాచారం ఇచ్చారు.వెంటనే రంగంలోకి దిగిన మరిపెడ ఎస్సై సత్తిష్ బృందం లారీని వెంబడించింది.ఎల్లంపేట స్టేజి సమీపంలో లారీని అడ్డగించి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

**రోడ్డు ఇరుకు కారణంగానే ప్రమాదాలు-ప్రజల ఆగ్రహం:**

ఈ ప్రమాదంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.వెంకట్రాం కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలాన్ని పరిశీలించిన వాహనదారులు,స్థానికులు మాత్రం రోడ్డు ఇరుకుగా ఉండడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మధ్యలో సెంటర్ డివైడర్ ఉండడం వల్ల రోడ్డు మరింత ఇరుకుగా మారిందని,దీంతో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని వాపోయారు.ఇదివరకు కూడా ఇదే ప్రాంతంలో చాలా ప్రమాదాలు జరిగాయి.ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు.అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ప్రభుత్వం,సంబంధిత అధికారులను కోరుతున్నది ఒక్కటే వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ఇలాంటి ప్రమాదాలను నివారించాలని.రద్దీ ఎక్కువగా ఉండే ఈ రహదారిపై,రోజుకు వందల్లో వాహనాలు తిరుగుతుంటాయని,సంబందిత అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు...

# గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- విద్య, ఉపాధి, మౌలిక వసతులకు పెద్దపీట
- గిరిజన యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 9: (నినాదం )**

గిరిజనుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఖమ్మం గిరిజన భవన్ లో ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, ఈ రోజు కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా తరతరాలుగా అడవులను, జీవవైవిధ్యాన్ని కాపాడుతూ ప్రకృతితో మమేకమై జీవిస్తున్న ఆదివాసీ సమాజాల గొప్పతనాన్ని స్మరించుకునే రోజని అన్నారు. ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు తమ సంస్కృతి, భాష, సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రకృతితో మమేకమై జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని కోయ, కొండరెడ్లు వంటి సంప్రదాయ తెగల సంస్కృతి, ఆచారాలు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నా యని చెప్పారు. గిరిజనుల హక్కులు, భూమి, అటవీ సంపద కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన కొమురం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయు ల సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వస్తోందన్నారు. గిరిజన బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే కళ్యాణ లక్ష్మి పథకం, గిరిజన గురుకుల విద్యాసంస్థల ద్వారా ఉచిత నివాస విద్య, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్య కోసం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, జీవనోపాధి కోసం బ్యాంకు రుణ సహాయం, ఐటిడీఏల ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు.



గిరిజన యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ...**

జిల్లా స్థాయిలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. గిరిజన గూడేలకు రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడంతో పాటు గిరిజన హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడీఏ) ద్వారా కోయ, గోండు, కొండరెడ్లతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ప్రజల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. పోడు భూముల హక్కుల పరిష్కారం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, గిరిజన సహకార సంస్థలైన ఎల్‌ఏఎంపీఎస్‌ల బలోపేతానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో ఐటిడీఏ గిరిజనులకు రక్షణ కవచంలా నిలుస్తోందన్నారు.

**పోడు రైతులకు ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు...**

గిరిజనుల సమగ్ర వికాసానికి గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు డిప్యూటీ డైరెక్టర్ వివరించారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వేలాది మంది గిరిజన రైతులకు శాశ్వత హక్కులు కల్పిస్తూ ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు అందజేసినట్లు తెలిపారు. పట్టాలు పొందిన రైతులకు 'గిరివికాసం' పథకం కింద ఉచితంగా బోర్లు వేయించి, విద్యుత్ కనెక్షన్లు, మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఐఐటీ నీట్ , జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా ప్రత్యేక కోచింగ్ సెంటర్లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతరించిపోతున్న కొండరెడ్ల వంటి ప్రాచీన తెగల సంస్కృతి, వైద్య విధానాలు, భాషను కాపాడేందుకు ఐటిడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు కేటాయించినట్లు వివరించారు.

**యువతకు నైపుణ్య శిక్షణ**

గిరిజన యువత నిరుద్యోగ సమస్యను అధిగమించి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోందని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. 'గిరిజన యువత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం' కింద 3 నుంచి 4 నెలలపాటు వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్--ఫుడ్ అండ్ బెవరేజ్ లెవెల్-4, ఫుడ్ అండ్ బెవరేజ్ సర్వీస్ అసోసియేట్ తదితర కోర్సుల్లో ఆసక్తి ఉన్న నిరుద్యోగ గిరిజన యువతీయువకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన గిరిజన యువత ఆధార్ కార్డుతో ఖమ్మంలోని రోటరీ నగర్, పోలీస్ స్టేషన్ సమీపంలోని స్కిల్లింగ్ సెంటర్‌లో ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం ధ్రువీకరణ పత్రాలు, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి కోసం బ్యాంకు లింకేజీ సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యువత ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందేలా చేయడమే తమ శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలకు ఆధునిక సమాజంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే గిరిజన యువత తమ మూలాలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ సూచించారు. గిరిజన బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించి శాస్త్రవేత్తలు, అధికారులు, వ్యాపారవేత్తలుగా ఎదగడమే అందరి ఉమ్మడి లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో, ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారి సారథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ గిరిజన ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, యువత సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సమాజం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో గిరిజన నాయకులు అధికారులు పాల్గొన్నారు

## దుర్గా కంపెనీలో అంతులేని
# మానవ హక్కుల ఉల్లంఘన

- ప్రమాదవశాత్తు మరణించిన మృతదేహాలను ఎల్లలు దాటిస్తున్న సంఘటన
- రేణుక అక్షర మహిళా మండలి ఆరోపణ



**మణుగూరు ఆగస్టు 9 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న, దుర్గా కంపెనీ లో అరాచకాలు హద్దులు దాటుతున్నాయని రేణుక అక్షర మహిళా మండలి ఆరోపించింది. ఆదివారం దుర్గా కంపెనీ ప్రధాన గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. దుర్గా కంపెనీలో నెలకు ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు ఏదో రకంగా చనిపోతున్నారని ఇది కేవలం కంపెనీ నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని వారు ఆరోపించారు. నిజంగా ప్రమాదం వలన మరణించినట్లయితే జరిగిన సంఘటనను స్థానిక సింగరేణి సంస్థకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని అటువంటిది ఏమీ చేయకుండా మరణించిన శవాలను సుదీర్ఘంగా ఉన్న భద్రాచలానికి తరలించడం, అక్కడ వాస్తవాలను దాచేయటం మృతదే హాలను చాటు మార్గాన్ని దాటించటం, ఇది కేవలం మానవ ఉల్లంఘన కిందే వస్తుందని వారు ఆరోపించారు. ఈ దుర్గా కంపెనీలో జరుగుతున్న అరాచకాలపై మరియు శనివా రం రాత్రి లోడర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రాంగ్ బహదూర్ పటేల్ అనుమానాస్పదంగా మృతి చెందగా, మణుగూరులో గవర్నమెంట్ హాస్పటల్ ఉండగా భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ కి రహస్యంగా తరలించడం ఏమిటని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి కంపెనీ యాజమాన్యం పై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికీ ఆ కార్మికుడు ఎలా మృతి చెందాడు అనే విషయంపై స్పష్టత లేకపోవడం ఘటన అనంతరం, మృతదేహాన్ని మణుగూరు సింగరేణి ఆసుపత్రికి గానీ, మణుగూరు ప్రభుత్వ వైద్యశాల గాని తరలించకుండా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం పలు అనుమానాలు తావిస్తుందని వారు ఆరోపించారు. కార్మికుడు మృతికి సంబంధించిన వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతుందని అనేక అనుమా నాలకు యాజమాన్యం తావిస్తుందని వారు ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సంఘటనపై సింగరేణి సంస్థ ఉన్నతాధికా రులు వెంటనే స్పందించి కార్మికుల భద్రతపై భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూణెం సరోజ, రెడ్డబోయిన రేణుక, దేరంగుల సుజాత, బాడిశ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలు, భాష, జానపద కళారూపాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీ సమాజ జీవన విధానం దేశ సాంస్కృతిక వారసత్వంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. ఆదివాసీ యువత ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని, అదే సమయంలో తమ మూలాలను, సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకుండా కాపాడుకోవాలని సూచించారు. ఆదివాసీ కళలు, జానపద సంప్రదాయాలు అంతరించిపోకుండా ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఆదివాసీ సంఘాలు కలిసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆదివాసుల హక్కుల పరిరక్షణకు చర్యలు**

ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న భూమి, పోడు భూములు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు విద్య, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసుల హక్కులు, జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం అన్ని ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



**ఆదివాసుల పేరుతో స్వార్థ ప్రయోజనాలకు అడ్డుకట్ట వేయాలి**

'ఆదివాసీ' అనే పదాన్ని, ఆదివాసుల హక్కులను కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల పేరుతో సభలు, సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలపై చర్చ జరగా లని, వారి హక్కులు, జీవనోపాధి, భూమి, విద్య, వైద్యం వంటి అంశాల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా ఆదివాసుల హక్కుల సాధనకు మరింత చైతన్యం తీసుకువచ్చే వేదికగా మారాలని ఆకాంక్షించారు.

**రిటైర్డ్ ఉద్యోగుల భాగస్వామ్యం**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఆదివాసీ ఉద్యోగులు, ఆదివాసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ ఉద్యోగ జీవితంలో ప్రజలకు అందించిన సేవలతో పాటు ఆదివాసీ సమాజ అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలను ఆదివాసీ యువతకు ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, విద్య, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో వారు భాగస్వాములు కావాలని పలువురు సూచించారు.

**ఐక్యతతోనే ఆదివాసీ సమాజ అభివృద్ధి**

ఆదివాసీ సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీ వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు, సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడంతో ప్రకాశం స్టేడియం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు వేదికగా నిలిచింది.

# గిరిజన హక్కుల కోసం భారీ ర్యాలీ

- జీవో నంబర్--3 అమలు చేయాలి.. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- 32వ ప్రపంచ గిరిజన దినోత్సవంలో లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్



**చుంచుపల్లి, ఆగస్టు 9(నినాదం)**

గిరిజన హక్కుల పరిరక్షణతో పాటు గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నంగార భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చుంచుపల్లి మండల కేంద్రంలోని చుంచుపల్లి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్షతన 32వ ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లంబాడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కార్యక్రమానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**గిరిజనులే దేశానికి మూలవాసులు: ఎమ్మెల్యే కూనంనేని**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులే ఈ దేశానికి మూలవాసులని అన్నారు. ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంజారా, ఆదివాసీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు స్థల సేకరణ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే లంబాడి ఆదివాసీలకు కమ్యూనిటీ భవనాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**గిరిజన సంస్కృతికి ఎంతో చరిత్ర ఉంది: మేయర్**

కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో చరిత్ర, ప్రత్యేకత ఉందన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఇవ్వాలి**

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజనులు అభివృద్ధి ఫలాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉన్నారని



అన్నారు. గిరిజన తండాలు, గూడేల్లో విద్య, వైద్యం, రోడ్లు, రవాణా, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందక గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు ఉద్యోగాల్లో రక్షణ కల్పించిన జీవో నంబర్--3ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో గత ఆరేళ్లుగా గిరిజన యువత ఉద్యోగ అవకాశాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరిగిపోతోందని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకువచ్చి 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1/70, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించాలని కోరారు. అలాగే గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చి అధికారిక భాషగా గుర్తించాలని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించకపోతే గిరిజన హక్కుల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి భారీ ఉద్యమాలకు సిద్ధమవుతామని రమేష్ నాయక్ బాణోత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ వీరన్న నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్ నాయక్, మాజీ సర్పంచులు కున్‌సోతు రాంచందర్ నాయక్, బానోత్ గోవిందు, మలోత్ రాజా, విద్యాదనగర్ వైస్ సర్పంచ్ వాసిరెడ్డి మురళి, కున్‌సోతు ప్రసాద్, భూక్య సునీల్ నాయక్, భూక్య బాబు నాయక్, రవి, భూక్య హెమ్లా నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు మోహన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు రాందాస్ నాయక్, బానోత్ నరేష్ నాయక్, రాజు నాయక్, లక్ష్మీ, కౌసల్య, పూర్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలను ప్రతిఘటించాలి

- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకుంటాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**గుండాల, ఆగస్టు 9 (నినాదం):**

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులకు వారు సాగు చేసుకుంటున్న భూములపై తక్షణమే హక్కులు కల్పించాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజు ఆదివారం గుండాల మండలంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. దశాబ్దాలుగా భూములను నమ్ముకుని జీవిస్తున్న పోడు సాగుదారులపై అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు కక్షపూరితంగా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం దారుణమన్నారు. సాగుభూములను లాక్కోవడం అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చడమేనని విమర్శించారు. సాగుదారులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను సమిష్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదలకు ప్రధాన ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏళ్లుగా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కనీస మౌలిక వసతులు అందడం లేదని, సరైన రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని సాబీర్ పాషా విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ దేశ సంపదను బడాబాబులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను సమిష్టిగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గుండాల ప్రాంతంలో నూతన భూగర్భ గనులను ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ లక్ష్యంగా 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమరం భీమ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్‌తో పాటు బచ్చుల రామయ్య, లక్ష్మయ్య, సమ్మయ్య, సమీర్, సంధ్యారాణి, నాగమణి, ఎర్రమ్మ, నాసిర్, షబ్బీర్, పవన్ కళ్యాణ్, రవివర్మ, వంశీ, వరుణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- కొమరం భీం విగ్రహం పునఃప్రతిష్ఠ..
- 'కొమరం భీం సర్కిల్'గా నామకరణం చేసిన ఎమ్మెల్యే

**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 09(నినాదం):**

ఆదివాసీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొమరం భీం సర్కిల్ వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునర్నిర్మించిన కొమరం భీం విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొమరం బుచ్చయ్య, కుంజ సమ్మయ్యలు ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. 'జల్, జంగల్, జమీన్' కోసం పోరాడిన కొమరం భీం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గిరిజనుల చట్టబద్ధమైన హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, ఆదివాసీ మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అట్టహాసంగా మడైలయ్య బోనాల జాతర

- రజక సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు
- పాల్గొన్న శ్రీ నగర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ రాణి

**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 09(నినాదం):**

మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో రజక సంఘం ఆధ్వర్యంలో మడైలయ్య బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ రాణి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. సర్పంచ్ బానోత్ రాణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. వార్డు సభ్యులు లగడపాటి రమేష్, ఖదీర్ పాషాతో పాటు ఎస్.కె మహబూబ్ జేవిఎస్ సురేష్,ఎంజేఆర్ వాసు,కే చిట్టిబాబు రజక సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రజక సంఘం నాయకులు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి

**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 09 (నినాదం):**



పాము కాటుకు గురై వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలం హర్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని హరియా తండాలో ఆదివారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన భూక్యా బాలు (60), తండ్రి హరిసింగ్, వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆగస్టు 8వ తేదీ రాత్రి బాలు ఇంట్లో నిద్రకు ఉపక్రమించాడు. ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున నిద్రలోనే మృతి చెంది ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతుడి కుడికాలి బొటనవేలిపై కాటు ముద్రలు కనిపించడంతో పాము కాటుతో మృతి చెంది ఉండవచ్చని అనుమానించారు. వెంటనే ఈ విషయాన్ని లక్ష్మీదేవిపల్లి పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మృతికి గల కారణం స్పష్టమయ్యే అవకాశం ఉంది. బాలు మృతితో హరియా తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.